# విజయం

www.vijayamdaily.com

తెలుగు దినపత్రిక ←→ అక్షర సమరానికి నాంది

పేజీలు : 08

బుధవారం/ జూన్ 07/2023

2nd Aniversary Congratulations





## రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది

- ఎమ్మెల్యేలు ఎలా చెబితే పోలీసులు అలా పనిచేస్తున్నారు
- ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరము
- ప్రజలకు భయపడే పోలీసులతో పనులు చేయించుకుంటున్నారు
- నిర్భయంగా ప్రజల మధ్యన తిరిగేవాళ్లు అసలైన ప్రజాప్రతినిధులు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీపీఎస్ రద్దు చేస్తాం
- 317 జీవోను రద్దు చేస్తాం.. గతంలో మాదిరి బదిలీలు చేస్తాం
- విలేకర్ల సమావేశంలో తీవ్రంగా ఆరోపించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



(అచ్చంపేట/ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ గాడితప్పిందని, అధికార పార్టీ ఎమ్మెల్యేలు చెప్పినట్లుగా పోలీసులు నడుచుకుంటున్నారని, పరిపాలన సౌలభ్యం లేకుండా పోయిందని, ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదమని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. అచ్చంపేట నియోజకవర్గం, లింగనూరు పల్లి వరకు కొనసాగిన పాదయాత్ర మంగళవారం లింగనూర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్ చేశారు.

➤ వివరాలు 02లో..



## తెలంగాణలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవం

- దశాబ్ది ఉత్సవాల్లో పరిశ్రమల దినోత్సవం చేసుకోవడం సంతోషకరం.
- తెలంగాణ వచ్చిన 9ఏళ్లలో 23 వేలకు పైగా కొత్త పరిశ్రమలు.. 17లక్షల మందికి పైగా యువతకు ఉపాధి.
- ఒకప్పుడు పరిశ్రమలకు విద్యుత్ ఇవ్వలేక పవర్ హాలిడే ప్రకటించిన సందర్భాన్ని గుర్తు చేసుకోవాలి..
- నేడు పరిశ్రమలకు నిరంతర విద్యుత్ తో పాటు, స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం
- దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐటీ హబ్ లో జరిగిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలలో మాట్లాడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

➤ వివరాలు 02లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పారిశ్రామిక ప్రగతి అద్భుతంగా కొనసాగుతుందని, దేశంలోనే తెలంగాణ ప్రత్యేక స్థానం కైవసం చేసుకుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం ఐటీ హబ్ లో జరిగిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## మండుటెండల్లో జోరుగా సాగుతున్న భట్టి యాత్ర..!

- హాజరైన రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ ఠాక్రే, గద్దర్
- రాష్ట్రప్రభుత్వంపై మండిపడిన భట్టి, ఠాక్రే
- 83వ రోజుకు చేరుకున్న పాదయాత్ర



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సీఎల్పీనేత భట్టి విక్రమార్క చేపట్టిన పిపుల్స్ మార్చ్ బాదయాత్ర మండుటెండ్లను కూడా లెక్కచేయడం లేదు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మండుటెండలకు, మంటగొలిపై వేడిగాలులకు భయపడకుండా, వెనుదిరగకుండా పాదయాత్రను కొసాగిస్తున్నారు. సీఎల్పీ నేత జననాయకుడు భట్టి విక్రమార్క మార్చి 16న చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 82వ రోజు మంగళవారం నాటికి 952 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది.

➤ వివరాలు 05లో..

## తెలంగాణలో పరిశ్రమల స్వర్ణయుగం

- 9 ఏండ్లలో 17 లక్షల మందికి ఉపాధి, ఐటీలోనూ తెలంగాణ మేటి
- మారిన తెలంగాణ ముఖ చిత్రం
- మెరుగైన పారిశ్రామిక పాలసీతో తెలంగాణాకు క్యూ కడుతున్న దేశీయ, విదేశీ కంపెనీలు
- రాష్ట్రంలో 2, 140 యూనిట్ల అనుమతుల ద్వారా రూ.2,376.7 కోట్ల పెట్టుబడులు
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు

5లో..

ఖమ్మం, జూన్ 06(విజయం న్యూస్):

సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రపంచంలోనే నెంబర్ వన్ పారిశ్రామిక విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పారిశ్రామిక దినోత్సవంలో భాగంగా మంగళవారం ఇక్కడ ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్రం వివక్ష చూపినా అద్భుత పారిశ్రామిక ప్రగతిని సాధించామని చెప్పారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ అవిరళ కృషి వల్ల నేడు తెలంగాణ పరిశ్రమలకు స్వర్ణయుగంగా మారిందన్నారు.

# తెలంగాణలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవం..

**మొదటి పేజీ తరువాయి..**

తొలుత మంత్రి క్యాంపు కార్యాలయం నుండి హబ్ వరకు మోటార్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ హబ్ లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ పరిశ్రమలకు నీళ్లు, కరెంటు లేక పరిశ్రమలు మూసేసిన రోజుల నుండి నేడు అనేక రంగాల్లో సామాన్యులు సైతం పరిశ్రమలు నెలకొల్పి విజయవంతం అయ్యారని అన్నారు. నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న వారికి నేడు 24గంటలు పరిశ్రమ నడిపే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణలో పరిశ్రమ స్థాపించాలి అంటే ఆఫీస్ ల చుట్టూ తిరిగే అవసరం లేకుండా టీఎస్-ఐపాస్ ద్వారా 15 రోజులలో అన్ని అనుమతులు లభించే విధంగా పారిశ్రామిక విధానంను ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చినపట్టి నుండి 9 ఏళ్లలో 23 వేలకు పైగా కొత్త పరిశ్రమలు, 17 లక్షల మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని వివరించారు. ఒకప్పుడు వారంలో కేవలం 4రోజులు పరిశ్రమలు నడుపుకుని మిగతా మూడు రోజులు పవర్ హాలిడే ప్రకటించిన అంశాన్ని గుర్తు చేశారు. గ్రానైట్ పరిశ్రమను కదుపులో పెట్టుకుని కాపాడుకున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. మొన్ననే యుకే, యుఎస్ వెళ్లి అక్కడ ఉన్న అనేక పరిశ్రమ సీఈవోలను, అధినేతకు కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఉత్పన్నమవుతున్న పారిశ్రామిక వృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంను వివరించి వారిని ఆకర్షించారని, మరో 40వేల నూతన ఉద్యోగ అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. బహుళజాతి ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీ కంపెనీ ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ తెలంగాణలో తయారీ ప్లాంట్‌ను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఫాక్స్‌కాన్ క్లయింట్‌లలో ఆపిల్, మైక్రోసాఫ్ట్ మరియు సోనీ వంటి ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద టెక్నాలజీ కంపెనీలు ఉన్నాయని, యాపిల్ యొక్క అతిపెద్ద సరఫరాదారు పెక్లకాన్ అని రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమ రంగంలో పెద్ద విజయం




గా అభివర్ణించారు. ఫాక్సాన్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్ ద్వారా 1లక్ష ఉద్యోగాలు సృష్టించడంతో పాటు, బలమైన ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడులకు రోజు రోజుకీ క్రేజీ పెరుగుతోందని, రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇంతింతై పెరుగుతూ ఇప్పటివరకు 2.6 లక్షల కోట్ల పెట్టుబడులు వెల్లువెత్తినట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. దీంతో తెలంగాణలో ప్రైవేటు రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు విస్తృతమయాయని, ఇదే విషయాన్ని తాజాగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఎంఎస్‌ఎంఈ) నివేదిక వెల్లడించిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని పారిశ్రామిక విధానం తీరును మరోసారి జాతీయ స్థాయిలో ఎలుగెత్తిచాటిందన్నారు. ప్రగతి పథంలో వ్యవసాయ, అనుబంధ రంగాల తోపాటు, ఐటీ రంగం అద్భుతంగా పురోగమిస్తున్నదని, ఈ ఏడాది 17.53 లక్షల ఉద్యోగాల కల్పన జరిగినట్లు చెప్పారు. ప్రత్యక్ష ఉద్యోగాల కల్పనే కాకుండా పరోక్షంగా మరి కొన్ని లక్షల ఉద్యోగాలు తెలంగాణలో సాకారమయ్యాయని, ఈ ఆర్థిక ఏడాది ముగింపు అంశాల్లో భాగంగా వెల్లడిస్తున్నాయని, దేశంలో జాతీయ స్థాయిలో జీడీపీ తగ్గుముఖం పడుతున్న తరుణంలో తెలంగాణలో 2.2 శాతం వృద్ధిరేటు సాధ్యమైందన్నారు. పెట్టుబడులకు కేరాఫ్‌గా మారిన తెలంగాణలో 2021-22లో 150శాతం వృద్ధి సాకారమవగా, 2020-21లో రూ. 31,274కోట్ల పెట్టుబడులు తెలంగాణకు పరుగులు తీశాయన్నారు. 2021-22లో రూ.76,568 కోట్లు పెట్టుబడులు వచ్చి 3.71లక్షలుగా ఉన్న ఐటీ ఉద్యోగుల సంఖ్య 7లక్షలకు చేరుకుందని, 2014-15లో రాష్ట్ర ఐటీ ఎగుమతుల విలువ రూ. 66,276 కోట్లుగా ఉండగా, 2021-22నాటికి రూ. 1,45,522 కోట్లకు చేరుకున్నదన్నారు. పారదర్శక విధానాలు సుస్థిర ప్రగతి, విధానాల అమలులో వేగం, పాలనలో మరింత వేగం వంటివి పెట్టుబడులకు ఊతంగా నిలుస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోందని వివరించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ గారి సారథ్యంలో రోజుకో రికార్డును సొంతం చేసుకుంటున్నదని, పెట్టుబడుల సాధన, పరిశ్రమల వ్యవస్థాపన, ఉపాధి కల్పనలో జెట్ వేగంతో దూసుకుపోతోందని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఏక గవాక్ష అనుమతులతో సరికొత్త రికార్డులను సొంతం చేసుకుంటోంది. అనంతరం ఉత్తమ పారిశ్రామిక వేత్తలకు ప్రసంశా పత్రాలు, మేమెంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎమ్మెల్యే రాములు నాయక్, జిల్లా కలెక్టర్ వీ.పీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పరిశ్రమల శాఖ జీఎం అజయ్ కుమార్, వివిధ కంపెనీల సీఈవో లు అధికారులు ఉన్నారు.

# రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది

**మొదటి పేజీ తరువాయి..**

ఉద్యోగులు బదిలీల విషయంలో, ఇతర పనుల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేసీఆర్ ప్రభుత్వం అనేక తప్పుడు జీవోలను, తప్పుడు నిర్ణయాలతో ఉద్యోగస్తులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు లేనిది ప్రభుత్వమే ఉండదని, అలాంటి ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరణ చేస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు స్థానికతను కోల్పోయే విధంగా తీసుకువచ్చిన 317 జీవోను రద్దుచేసి గతంలో మాదిరిగా బదిలీలు చేపడతామని భరోసానిచ్చారు. రాజ్యాంగం ప్రకారం పోలీసులు విధులు నిర్వహించకుంటే రాజ్యాంగేతర శక్తులు పుడతాయని అన్నారు. పోలీస్ మ్యానువల్ పాటించకుండా చట్టాన్ని తుంగలో తొక్కి, అధికార పార్టీ ఎమ్మెల్యేలు చెప్పినట్టుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పోలీసులు ప్రజల భావ వ్యక్తీకరణను అడ్డుకొని భయభ్రాంతులకు గురి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు పాదయాత్ర చేసిన ప్రతి గ్రామంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు పెడుతున్న తప్పుడు కేసుల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నామని తెలిపారు. పోలీసులను ప్రజల కోసం పనిచేయడానికి వ్యవస్థీకృతం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులను వారి విధులను నిర్వహించకుండా ఉన్నత అధికారుల నుంచి డీ లింకు చేసిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు, పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలు కాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న ఎస్ఐ మొదలుకొని డిఎస్పి వరకు అధికార పార్టీ ఎమ్మెల్యేల ఆదేశాలు తూ.చా తప్పకుండా అమలు చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు చెప్పినట్టుగా కేసులు నమోదు చేస్తున్న పోలీసులు. ఎమ్మెల్యేలు చెప్పిన సెక్షన్లే పెడుతున్నారని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమన్నారు. రాజ్యాంగబద్ధమైన ఉద్యోగాల్లో ఉన్న పోలీస్ వారు ప్రజలకు రక్షకభటులుగా ఉండాల్సింది పోయే పార్టీలు మారే ఎమ్మెల్యేలకు, దోపిడిదారులకు, అక్రమాలు చేసే వారికి అండగా ఉంటున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన పోలీసులకే బదిలీలు, పోస్టింగ్ లు ఇస్తున్న దుస్థితి నెలకొంది. ఇది ప్రజాస్వామ్యానికి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం శాశ్వతం కాదు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలను నాశనం చేయొద్దని అధికారులకు సూచించారు. డీజీపీ నుంచి ఎస్పీ వరకు నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో ఉన్న పోలీస్ అధికారులను పనిచేయించాలని ఉన్న వారి కంట్రోల్ లో లేరని, డిజిపి నుంచి ఎస్పి వరకు పోలీస్ విధివిధానాలు క్షేత్రస్థాయి వరకు అమలయ్యే ఒడుకు ప్రత్యేక చొరవ తీసుకొని క్షేత్రస్థాయి పోలీసులపై పట్టు సడలిపోకుండా గాడిలో పెట్టాలి లేకుంటే మీరు కూడా తప్పు చేసిన వారవుతారన్నారు. పోలీస్ శాఖలో రాజకీయ ప్రమేయం లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించాలని, నిర్వీర్యం చేయొద్దని హెచ్చరిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాగర్ కర్నూల్ రాక సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ని దేశంలో గాని, తెలంగాణలో ఏమైనా నిషేధం విధించారా? ఎందుకని ముందస్తు అరెస్టులు చేస్తున్నారని ప్రశ్నించారు. పబ్లిక్ ఫంక్షన్కు వచ్చేటువంటి ముఖ్యమంత్రి ప్రజలు లేకుండా భజన పరులను వెంటబెట్టుకొని కలెక్టర్, ఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవం చేయడమేంటని ప్రశ్నించారు. ప్రజలలో సీఎం కేసీఆర్ లేరని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురుచూస్తుంద్రన్నారు. కాంగ్రెస్ ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఆశపడుతుంద్రని అన్నారు. నిర్భయంగా ప్రజల మధ్యన తిరిగేవాళ్లు అసలైన ప్రజాప్రతినిధులవుతారని గుర్తు చేశారు. వాహనాలకు ముందు, వెనక పోలీసు ఎస్కార్టును పెట్టుకొని పర్యటించే ప్రాంతాల్లో ముందస్తు అరెస్టులు చేయించే వాళ్ళు అసలైన ప్రజాప్రతిని లేనా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ను మూట కట్టి బంగాళాఖాతంలో వేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అరెస్టులకు పాల్పడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి పాలనకు చరమగీతం త్వరలోనే పాడుదామని పిలుపునిచ్చారు. మర్లపాడ్ తండాలో 105 సంవత్సరాలుగా కాస్తులో అనుభవదారులుగా ఉన్న రెడ్యా నాయక్ కుటుంబం సభ్యులకు కాకుండా పట్టా కాలంలో ఉన్న గోవింద్ రెడ్డి వారసులకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి పంచాయతీ పెట్టిన ధరణి వల్ల భూస్వాములు, ఫ్యూడలిస్టులు బాగు పడుతున్నారని విమర్శించారు. ఫ్యూడలిస్టులు ఉండొద్దని 70 ఏళ్ల కింద నిటారుగా నిలబడి పోరాటం చేసిన సమాజాన్ని మెడలు వంచి తిరిగి ఫ్యూడలిజం తీసుకువచ్చేందుకు ధరణిని సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో పడేస్తామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, డిసిసి అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ఘనంగా ఎంపీపీ శీనన్న జన్మదిన వేడుకలు

## మండల కేంద్రంలో దద్దరిల్లిన సందడి

**(కూసుమంచి-విజయంన్యూస్)**





“ఘనంగా ఎంపీపీ బానోత శ్రీనివాస్ నాయక్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కూసుమంచి మండలం ఆయన సొంత నివాసం వద్ద గోరీలపాడు తండాలో సందడి ప్రారంభమైంది.” శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయం దేవస్థానంలో పూజలు చేసిన ఎంపీపీ శుభాకాంక్షలు తెలిపిన కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ అభిమానులు, కార్యకర్తల మధ్య కోలాహలంగా సంబురాలు చేశారు. ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గోరీలపాడు తండాలో ఉదయం నుంచే ఎంపీపీ నివాసం వద్ద సందడి ప్రారంభమైంది. అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య ఎంపీపీ కేక్ కట్ చేశారు. కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయంలో ఎంపీపీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాలేరు నియోజకవర్గ ప్రజల ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కూసుమంచి మండల ప్రజలకు అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ..నిత్యం ప్రజల మధ్య ఉంటూ ధ్యేయంగా కూసుమంచి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇలాంటి పుట్టినరోజు మీ మధ్య జరుపుకోవడం నాకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎంపీపీ బోడా మంగిలాల్, సొసైటీ చైర్మన్లు వాసంశెట్టి వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, గిరిజన సంఘం నాయకులు తదితరులు

# కాంగ్రెస్ పేరుతో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- ఫేక్ అకౌంట్ తో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలు అవాస్తవం
- తప్పుడు పోస్టులు పెడితే క్రిమినల్ కేసులు పెడతాం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

సోషల్ మీడియాలో జిల్లా కాంగ్రెస్ పేరుతో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలను నమ్మొద్దని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు ఖమ్మం డిసిసి పేరుతో ఫేక్ ఫేస్బుక్ అకౌంట్ క్రియేట్ చేశారని ఖమ్మం డిసిసికి దానికి సంబంధం లేదని అందులో వచ్చే వార్తలను ప్రచారాలను నమ్మొద్దని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎవరు ఇలాంటి పోస్టులను నమ్మొద్దని వాటిని వేరే గ్రూపులలో కూడా షేర్ చేయవద్దని,అదేవిధంగా మన కాంగ్రెస్ పార్టీ గ్రూప్ లలో అడ్మిన్ కాని,ఇతర సభ్యులు కాని మన పెద్ద నాయకుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయరాదనీ,ఆవిధంగా పోస్ట్ లు పెట్టినచో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని,క్రిమినల్ కేసులు కూడ పెడతామని ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ పేరుమీద,డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పేరు కొన్ని



వాట్సఆప్ గ్రూపులు ఉన్నవి తక్షణమే గ్రూప్ ల పేరు మార్చు కోవాలని,అట్టి గ్రూప్ లలో అదినాయకత్వం పై అనుచిత వ్యాఖ్యలపై గ్రూప్ అడ్మిన్‌లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని, క్రిమినల్ కేసులు కూడ పెడతామని పత్రికా ముఖంగా తెలియజేయుచున్నాను అని అన్నారు.కాంగ్రెస్ ఒక కుటుంబమని,ఇక్కడ అందరూ సమానమే అని, పార్టీ ఎదుగుదల, అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వారిపై కేసులు నమోదు చేయించి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు ఇలాంటి అసత్య ఆరోపణలు నమ్మకుండ అందరం కలిసి సమిష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 సీట్లు గెలిచి ప్రత్యేక తెలంగాణ ఏర్పరిచిన సోనియమ్మకు బహుమతి ఇద్దామని పేర్కొన్నారు.



# రాష్ట్రానికే ఆదర్శ పాలన ఖమ్మం కలెక్టరేట్ నుంచే అందాలి

**ప్రతి ఒక్కరికి సమన్యాయం జరగాలి**

**ఖమ్మం కలెక్టరేట్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభం చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ**

ఖమ్మం, జూన్ 6(విజయం న్యూస్):

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం ప్రారంభోత్సవం, శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రూ. 17 లక్షలతో వ్యయంతో నిర్మించిన సెక్యూరిటీ గది కి ప్రారంభోత్సవం, రూ. 100.78 లక్షల వ్యయంతో చేపట్టనున్న సోలార్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన మంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఐడిఓసి సమావేశ మందిరంలో అధికారులతో సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. క్రొత్త గ్రామపంచాయితీలు, మండలాలు, డివిజన్లు, మునిసిపాలిటీలు, జిల్లాలు ఏర్పాటుచేసి, ప్రజల వద్దకు పాలన సత్వరంగా అందేలా చర్యలు తీసుకుందని అన్నారు. ఒకే నమూనా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలు దేశంలో ఎక్కడా లేవని, మన రాష్ట్రంలోనే నిర్మించుకున్నామని అన్నారు. ఇప్పటికే 20 సమీకృత జిల్లా కార్యాలయాల నిర్మాణం పూర్తి చేసుకొని అందుబాటులోకి తెచ్చామని మంత్రి అన్నారు. సుపరిపాలన కు గొప్ప ఆలోచనలు చేస్తూ, అభివృద్ధి లో రాష్ట్రం దూసుకుపోతుందన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది అనే స్థాయికి రాష్ట్రం మోడల్ గా నిలిచిందని ఆయన తెలిపారు. జిల్లాలో రెండో విడతలో 1.51 లక్షల మందికి కంటి పరీక్షలు చేపట్టినట్లు ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మొదటిసారి 43 శాతం, రెండోసారి 30 శాతం ఫిట్మెంట్ ఇచ్చి తొమ్మిదేండ్లలో 73 శాతం ఫిట్మెంట్ ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ధరణి ప్రవేశపెట్టి, ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భూసమస్యలకు పరిష్కారం చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సుపరిపాలన దినోత్సవం రోజున ధరణి గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, సోలార్ రూఫ్ పార్కింగ్ షెడ్ కు ఆలోచన చేసి కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. 5800 చదరపు మీటర్లతో మంచి పార్కింగ్ స్థలం ఏర్పాటుచేసినట్లు, రూఫ్ లేకపోవడంతో ఎండాకాలం వాహనాలకు సమస్యలు వస్తున్నట్లు, దీంతో సోలార్ రూఫ్ పార్కింగ్ షెడ్ కు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఐడిఓసి లో 41 శాఖలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు, వీటికి 230 కిలో వాట్ల విద్యుత్ వినియోగం అవుతున్నట్లు ఆయన అన్నారు. సోలార్ పవర్ షెడ్ తో పార్కింగ్ సమస్యకు పరిష్కారం తో పాటు 110 కిలో వాట్ల పవర్ ఉత్పత్తి అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధికా గుప్తా, మయాంక్ సింగ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర రావు, జిల్లా అధికారులు, వివి పాలెం సర్పంచ్ రావెళ్ళ మాధవి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా రవాణా రంగం ఆర్టీసీలను బలోపేతం చేయాలి

**రవాణారంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**రవాణారంగ కార్మికుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు తోకల బాబు**

(ఖమ్మం-విజయం న్యూస్)

ప్రజా రవాణా రంగం ఆర్టీసీలను విస్తరించి బలోపేతం చేయాలని,దేశవ్యాప్తంగా రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు తోకల బాబు డిమాండ్ చేశారు. అఖిలభారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉదయం ఖమ్మంలోని సిహెచ్ రామయ్య స్మారక భవనం వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో ఆవిర్భావ వేడుక నిర్వహించారు.ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు తోకల బాబు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల ఐక్యత కోసమే ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ ఆవిర్భవించిందని,రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహించిందని తెలిపారు.దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న రవాణా రంగ కార్మికుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని, ప్రజావాహన రంగం ఆర్టీసీలను విస్తరించి, బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్, ఖమ్మం డిపో కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు, నాయకులు ఎం. రాంబాబు, సిహెచ్.సీతారాములు, శివారెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల బెడద లేకుండా చూడాలి

**రైతులకు అందుబాటులో వ్యవసాయ-శాఖాధికారులు ఉండాలి**

**రైతులు నష్టపోకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి**

**వ్యవసాయ-శాఖాధికారులకు సూచించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

(కూసుమంచి-విజయంన్యూస్)

మార్కెట్‌లోకి విఫరీతంగా నకిలీ విత్తనాలు, ఎరువులు వస్తున్నాయని, వాటి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఏడాది పాటు సమయం పాడువుతుందని, అలాంటి నకిలీ విత్తనాలు, ఎరువులు రాకుండా చర్యలు తీసుకోవాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉఫేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వ్యవసాయ సాగు అవుతున్న పంటల వివరాలను, నీటి వనరుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలాల వారిగా సమీక్ష జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా పంటలను వేసివిధంగా రైతులను ప్రోత్సాహించండి.నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్త వహించాలి,బ్యాన్ అయిన విత్తనాలు వేరే వేరే పేర్ల తో వస్తున్నాయి,వాటిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు.మనం సాధ్యమైనంత వరకు రైతులకు మేలు చేయాలి,రైతుల పట్ల సానుభూతిగా ఉండాలని సూచించారు. మనం ఉన్నది ప్రజలకు సేవ చేయటానికే,ఎవ్వరు చేయవల్సిన పని వాళ్ళు చేయాల్సిదిందేనని తెల్చి చెప్పారు. రైతును రాజును చెయ్యాలని సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకు అందరి సహాకారం ఉండాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకుండా చూడాలని, రైతులకు అవగాహణ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోకవర్గ స్థాయి అగ్రికల్చర్ అధికారి విజయ్ చంద్ర, ఏవోలు రామడుగు వాణి తదితరులు హాజరైయ్యారు.

# నేడు సాగునీటి దినోత్సవం విజయవంతం చేయండి

**రేపు ఊరూర చెరువుల పండుగ**

**విలేకర్ల సమావేశంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు**

(కూసుమంచి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర అవిర్భవం దశాబ్ది దినోత్సవాల సందర్భంగా సాగునీటి దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాలేరు నియోజకవర్గ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం స్థాయిలోని సాగునీటి దినోత్సవం కార్యక్రమాన్ని బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గురువారం ఊరూర చెరువుల పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 144 జీపీలలో, 91 జీపీలు చెరువులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సాయంత్రం 5గంటలకు గ్రామ నడిబొడ్డు నుంచి చెరువు వరకు భారీగా ర్యాలీతో మత్సకారులతో, ఆటపాటలతో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో కట్టమైసమ్మకు పూజలు చేసి, గంగమ్మకు హారతులిచ్చిన అనంతరం భోజనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరువుతున్నారని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.



# జల్ది కృష్ణయ్యకు ఘన నివాళి

## భారీ జన సంద్రోహం మధ్య అంత్యక్రియలు

**తల్లాడ జూన్ 06 (విజయం న్యూస్)**



తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన జల్ది కృష్ణయ్య అంత్యక్రియలు భారీ జన సంద్రోహం మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించిన జల్ది కృష్ణయ్య అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. అంత్యక్రియలకు మండల నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఘన నివాళి అర్పించారు. గ్రామ ప్రజలకు ఎంతో సన్నితుడుగా మంచి చెడులు చూసుకుని వ్యక్తిగా పేరు పొందాడు. వార్డ్ మెంబర్‌గా గ్రామానికి అనేక సేవలు అందించి గొప్ప సేవ గుణం ఉన్నా వ్యక్తిగా పేరు గడించారు. జల్లి కృష్ణయ్య చివరి చూపులకు వచ్చిన శ్రేయోభిలాషులు స్నేహితులు కుటుంబ సభ్యులు రోదనులతో గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి.ఒక మనిషి చనిపోయిన రోజు అంతేక్రియలకు వచ్చిన ప్రజలను చూసి ఆ మనిషి బ్రతికున్నప్పుడు చేసిన మంచిని అర్థం చేసుకోవచ్చు అని గ్రామ ప్రజలు తెలిపారు.



# మది నిండుగ..చెరువుల పండుగ

**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 6(విజయం న్యూస్):**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించే ఊరూరా చెరువుల పండుగను ప్రజల మదిలో నిండేలా ఘనంగా నిర్వహించాలని తహశీల్దార్ అంటి నాగరాజు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ అధ్యక్షతన పలు శాఖల అధికారులతో కలసి మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న చెరువుల వద్ద పండుగ వాతావరణాన్ని నెలకొల్పే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు గట్లపై తోరణాలను కట్టి విద్యుత్ దీపాలతో అలంకరించా లన్నారు. వేడుకల్లో ఆయకట్టు రైతులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. నీటి పారుదల అధికారులు మిషన్ కాకతీయ ద్వారా జరిగిన చెరువుల అభివృద్ధి,భూగర్భ జలాల పెరుగుదల, పంటలు దిగుబడి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేయాలని అన్నారు. ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ హనుమంతరావు, ఉపతహసిల్దార్ రాజశేఖర్, నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ, డిఈఈ, సర్పంచులు గ్రామపంచా యతీ ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాగునీటి దినోత్సవం కార్యక్రమాల్లో ఎంపీ నామ

## పలు కుటుంబాలకు నామ పరామర్శ

**ఖమ్మం, జూన్ 06(విజయం న్యూస్):**



బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పలు చోట్ల జరిగే సాగునీటి దినోత్సవం కార్యక్రమాల్లో పాల్గొంటారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఖమ్మం, పాలేరు, వైరా నియోజకవర్గాల్లో ఎంపీ నామ పర్యటించి, రైతులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తో కలసి సాగు నీటి దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా ఎంపీ నామ పర్యటించి, పలు కుటుంబాలను పరమర్శిస్తారని తెలిపింది. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయం కోరింది.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ బంగాళాఖాతంలో పడ్డట్లే

- అందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- నీలాంటి కేసిఆర్ లను కాంగ్రెస్ వందలమందిని చూసింది
- హత్ సే హత్ జోడో యాత్రలో మాజీమంత్రి సంభాని

**(పెనుబల్లి/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దెబ్బకు బీఆర్ఎస్ విలవిలలాడటం ఖాయమని, ప్రజలు బీఆర్ఎస్ ను బంగాళాఖాతంలో పడేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆరోపించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 55వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం పెనుబల్లి మండలంలో పాత కారాయిగూడెం తండా గ్రామంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పట్టగా సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ని ప్రజలకు అందిస్తూ ఈ క్రింది విధంగా మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలపాలని సీఎం కేసీఆర్ మాట్లాడడం నమ్మకద్రోహానికి ఇది నిదర్శమని తెలుపుతూ...కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలపడం కేసీఆర్ నీవల్ల కాదు కదా! మీ తాత వల్ల కూడా కాదు. నీలాంటి కేసిఆర్ లను వందల మందిని కాంగ్రెస్ చూసింది. అధికారంకోసం చేతగాని హామీలిచ్చి ప్రజలను మోసంచేసిన నిన్నే వచ్చే ఎన్నికల్లో మూడు చెరువుల నీళ్లు తాపించి మూడు నెలల్లో బంగాళాఖాతంలో ముంచడానికి రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగులతో పాటు రాష్ట్రంలోని ప్రతిఒక్కరూ సిద్దంగా ఉన్నారని తెలిపారు. కేసిఆర్ 10 ఏండ్ల పాలనలో తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరలేదు. రుణమాఫీ కాలేదని రైతులు, ఇండ్లు, పింఛన్లు రాలేదని పేదలు, కొలువులు రాలేదని నిరుద్యోగులు బిఆర్ఎస్ ప్రభుత్వం పై తీవ్రంగా వ్యతిరేకతతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే....రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి, ఒకేసారి రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు, వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితముగా 5 లక్షలు, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ. 4000 నిరుద్యోగ భృతి చెల్లింపుతో పాటు, 18 ఏళ్లు పైబడిన చదువుకొన్న బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, రామిశెట్టి మనోహర్ నాయుడు, స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్ దేశిన్ని శ్రీనివాసరావు, గోగినేని రమేష్, మేకతోటి కాంతయ్య, రామదాసు, దేసిన్ని జగన్మోహనరావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వడ్లమూడి కృష్ణయ్య, మిద్దె చెన్నకేశవులు, దేసిన్ని చెన్నకేశవులు, బెల్లంకొండ సీతారాములు, బల్లి కాసులు, గుగులోతు బద్రు, దేసిన్ని గోపాలరావు, కిరణ్, ధారావత్ కృష్ణ,బుక్య రవీంద్ర, గుగులోతు గోపాల్, దేశం సత్యనారాయణ తదితరులు హాజరైయ్యారు.

# ఎంఎస్పీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే వర్గీకరణ

## పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ వంగూరి ఆనందరావు

**(కూసుమంచి-విజయం న్యూస్)**



కూసుమంచి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పాలేరు నియోజకవర్గ అత్యవసర సమావేశం కూసుమంచి లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు జరిగినది ఈ సమావేశమునకు ఎంఎస్పి పాలేరు నియోజక వర్గ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథు లుగా ఎంఎస్పి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ బిజెపి 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో కేంద్రంలో మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంటు ద్వారా చట్టబద్దత కల్పిస్తామని తన ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించి ఇప్పటికి 9 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎస్సీ వర్గీకరణ పై నోరు మెదపకుండా మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలను మోసం చేస్తుందని తెలిపినారు ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎస్సీ వర్గీకరణ పై స్పందించి రానున్న వర్షాకాల పార్లమెంటు సమావేశంలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిజెపి తన యొక్క చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బిజెపికి సూచన చేసినారు.. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే హైదరాబాద్ నగరంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 10వ తారీఖున కూసుమంచి మండల కేంద్రంలో జరుగుతున్న పాలేరు నియోజకవర్గస్థాయి ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి యొక్క సదస్సు జరుగుతుంది ఈ యొక్క సదస్సుకు ముఖ్యఅతిథిగా మహాజనేత గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటున్నారు కాబట్టి ఈ యొక్క సదస్సులో మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలతోపాటు సామాజిక న్యాయమును కోరుకునే ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు... ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు పగిడి కత్తుల ఈదయ్య మాదిగ, తోళ్ల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తోళ్ళసురేష్ మాదిగ, ఎంఎస్పి పాలేరు డివిజన్ నాయకులు పగిడిపల్లి బాబు మాదిగ, వంగూరి వెంకన్న మాదిగ, చారి శ్రీను మాదిగ, తాళ్లపల్లి సైదులు మాదిగ, పేరెల్లి ఉపేందర్ మాదిగ పాల్గొన్నారు.

# తెలంగాణలో పరిశ్రమల స్వర్ణయుగం

**మొదటి పేజీ తరువాయి..**

9 ఏండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణాను 23 వేల పరిశ్రమలకు అడ్డాగా మార్చారని అన్నారు. ఈ పరిశ్రమల ద్వారా 17 లక్షల మందికి ఉపాధి కల్పించడం జరిగిందని నామ పేర్కొన్నారు. పెట్టుబడులకు స్నేహ పూర్వక హస్తాన్ని అందిస్తున్న ఫలితంగా ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఐటీ, ఔషధాలు, ఆహార శుద్ధి, విమానయానం తదితర రంగాల్లో తెలంగాణా దూసుకుపోతుందని అన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ ప్రత్యేక చొరవ వల్ల దేశీయ, విదేశీ కంపెనీలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయని అన్నారు. 2015లో టీఎస్ఐపాస్ చట్టాన్ని తీసుకురావడంతో ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణ వైపునకు వస్తున్నాయని చెప్పారు. పెట్టుబడులకు అడ్డంకులు తొలగి, సులభతర అనుమతులు వల్ల రాష్ట్ర పారిశ్రామిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. పరిశ్రమలకు కావాల్సిన భూమి, ప్రపంచ స్థాయి మౌళిక వసతులు కల్పించడం, స్నేహ పూర్వక విధానాలు, మెరుగైన ప్రోత్సాహకాల్లో తెలంగాణకు ఎదురు లేకుండా పోయిందన్నారు. ముంబై, చెన్నై, బెంగుళూరు, నోయిడా వంటి నగరాలను కాదని తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 1.45 లక్షల ఎకరాలను పరిశ్రమలకు కేటాయించాలని నిర్ణయించి, ఇప్పటికే 28 వేల ఎకరాల భూమిని వివిధ కంపెనీలకు కేటాయించడం కూడా జరిగిందని చెప్పారు. హెలికాప్టర్ బాడీ నుంచి కార్గో విమానాల తయారీ వరకు తెలంగాణ దూసుకు పోతుందన్నారు. వ్యాక్సిన్ల తయారీ, ఔషధాల తయారీలో తిరుగులేని ఆదిపత్యాన్ని సొంతం చేసుకున్నామన్నారు. ఫోన్ల తయారు చేస్తున్న ఫాక్స్‌కాన్ సంస్థ కూడా తెలంగాణలో అతి పెద్ద ఫోన్ల తయారీ కేంద్రాన్ని నెలకొల్పిందని, ఆహార శుద్ధి రంగంలో మరింత దూకుడు పెంచామన్నారు. 2017-21 మధ్య కాలంలో టీఎస్ ఐపాస్ ద్వారా 2,140 యూనిట్లుకు అనుమతులు ఇవ్వడం ద్వారా రూ.2,376.7 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఫార్మాసిటీలు, ఇండస్ట్రియల్ పార్కులు పెద్ద ఎత్తున స్థాపించడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు ఎగుమతుల్లోను తెలంగాణ హవా విపరీతంగా ఉందన్నారు. అంతర్జాతీయ, ప్రపంచ మార్కెట్ కు దేశం నుంచి జరుగుతున్న ఎగుమతుల్లో 5 రాష్ట్రాల నుంచే జరుగుతుండగా అందులో తెలంగాణా కూడా ఒకటి కావడం గర్వకారణమన్నారు. 2021-22లో తెలంగాణ నుంచి రూ.2,65,510 కోట్ల విలువైన సరుకు సేవలు అంతర్జాతీయ మార్కెట్ కు ఎగుమతి అయినట్లు 2022 ఆర్థిక నివేదిక వెల్లడించిందని, దేశం నుంచి సరుకు రవాణా చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ 4వ స్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ నుంచి అమెరికా, చైనా, బంగ్లాదేశ్, రష్యా, యునైటెడ్ కింగ్ డమ్, సింగపూర్, బ్రెజిల్, జర్మనీ, జపాన్,



టర్కీతదితర దేశాలకు సరుకు రవాణా అవుతోందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖచిత్రం పూర్తిగా మారిందన్నారు. ఉపాధి కల్పనే లక్ష్యంగా కేసీఆర్ పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం వల్ల తెలంగాణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దిగ్గజ ఐటీ కంపెనీలు తమ రెండో అతిపెద్ద కార్యాలయాల ఏర్పాటు చేశాయన్నారు. కేటీఆర్ అవిరళ కృషి, తెగువ వల్ల 9 ఏండ్లలో తెలంగాణలో పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని అన్నారు. 2035 నాటికి తెలంగాణా ఐటీ ఎగుమతులు రూ.2.50 లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యంగా తెలంగాణా ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు.

కరోన సంక్షోభ సమయంలోను ఎంతో అభివృద్ధిని సాధించామని చెప్పారు. కేటీఆర్ కఠోర శ్రమ వల్ల ఐటీలో తెలంగాణ ముఖ చిత్రం పూర్తిగా మారిపోయిందన్నారు. నేడు ఐటీ రంగం జిల్లా కేంద్రాలకు సైతం విస్తరించిందని, హైదరాబాద్ మహానగరం ఐటీ రంగంలో దూసుకు పోతుందన్నారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 26 శాతం ఉన్నాయని, ఐటీ ఉద్యోగాలు 24 శాతం వృద్ధి చెందాయన్నారు. 20 కి పైగా బహుళజాతి ఐటీ కంపెనీలు పని చేస్తున్నాయని, తెలంగాణా ప్రభుత్వం ప్రత్యేకించి, ఐటీ పాలసీలను రూపొందించి, సమర్ధవంతంగా అమలు చేయడంతో ఐటీ పరిశ్రమ మరింతగా అభివృద్ధి చెంది, మారుమూల ప్రాంతాలకు సైతం విస్తరిస్తూ ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరుస్తుందని అన్నారు. ఖమ్మంలో ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక ప్రగతి

ఉమ్మడి ఖమ్మం జిల్లా పారిశ్రామిక ప్రగతి లో శరవేగంగా దూసుకుపోతోందని ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం కావాల్సిన మౌలిక వసతులు, వనరులను కల్పించడంతో పారిశ్రామిక ప్రగతి పరిఢవిల్లుతుందని అన్నారు. సింగరేణి బొగ్గు గనులు, గ్రానైట్ పరిశ్రమలు , బుగ్గపాడు ఫుడ్ పార్క్, ఇండస్ట్రియల్ పార్కులు , తదితర పరిశ్రమలలో ఖమ్మం జిల్లా పురోగమిస్తుందని నామ చెప్పారు. తెలంగాణా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లాలో పరిశ్రమలకు పెద్ద ఎత్తున భూ కేటాయింపులు చేసిందన్నారు.. జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు.. ఖమ్మం ఖానాపురం గ్రామం వద్ద , అన్నారుగూడెంలో ఇండస్ట్రియల్ పార్కులు, ఖమ్మంలో రెండు ఐటీ హబ్బులు, సత్తుపల్లి మండలం బుగ్గపాడులో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇందు కోసం 56.15 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. అనేక ప్రోత్సహాకాలతో గ్రానైట్ పరిశ్రమను అభివృద్ధి చేయడం వల్ల 500 దాకా గ్రానైట్ పరిశ్రమలు జిల్లా లో విస్తరించాయని చెప్పారు. అలాగే షుగర్ ఫ్యాక్టరీల అభివృద్ధి కి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రఘునాథపాలెం మండలంలో స్పెషల్ ఫుడ్ జోన్ ప్రాజెక్టు ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో టీఐపాస్ ద్వారా రూ.1295.30 కోట్ల పెట్టుబడులు తో 925 యూనిట్లకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. దీని ద్వారా 10484 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని నామ చెప్పారు. అలాగే టి ఐడియా పథకం కింద 2014 నుంచి 2023 మార్చి వరకు 2329 దరఖాస్తులు రాగ వారికి రూ.68.85 కోట్ల మేర రాయితీలు ఇవ్వడం జరిగిందని నామ పేర్కొన్నారు

# మండుటెండల్లో జోరుగా సాగుతున్న భట్టి యాత్ర



**మొదటి పేజీ తరువాయి..**

ఈ పాదయాత్రలో వందల 700 పైగా గ్రామాలు.. తాండాలు, పల్లెలు, పట్టణాలు చుట్టేస్తూ సాగుతోంది. గిరిజనులు, ఆదివాసీలు, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు, అట్టడుగు వర్గాలు, అణగారిన ప్రజలు.. భట్టి విక్రమార్కను జన నాయకుడిగా పేర్కొంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలుపుతీరాలకు చేర్చే చుక్కానిలా భట్టి విక్రమార్క పాదయాత్ర ముందుకు సాగుతోంది. గతంలో కాంగ్రెస్ పార్టీకి దూరమైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అట్టడుగు, అణగారిన వర్గాలను తిరిగి పార్టీకి దగ్గర చేయడంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయం సాధించిందని చెప్పవచ్చు. . మార్చిన 16న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజరహత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుంచి పాదయాత్రను ప్రారంభించారు. ఇప్పటికే బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల, రామగుండం, ధర్మపురి, పెద్దపల్లి, హుజురాబాద్, హుస్నాబాద్, వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్, స్టేషన్ ఘన్ పూర్, జనగామ, ఆలేరు, భువనగిరి, ఇబ్రహీం పట్నం, ఎల్బీనగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్ నగర్, పరిగి, జడ్చెర్ల, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగిన నియోజకవర్గాల్లో పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడంతో పాటు.. కేడర్ లో సరికొత్త జోష్ నెలకొంది. దీంతో ఇప్పుడు పాదయాత్ర వెళ్లని నాయకులనుంచి.. మా నియోజకవర్గాల్లో కూడా పాదయాత్ర చేయాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మీద తీవ్రమైన ఒత్తిడి వస్తోంది. భట్టి పాదయాత్ర నియోజకవర్గాల్లో సాగితే.. పార్టీలో కొత్త జోష్ రావడంతో పాటు, అభ్యర్థుల గెలుపు అవకాశాలు పెరుగుతున్నాయన్న అంచనాలతో.. పీపుల్స్ మార్చ్ పై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆసక్తి నెలకొంది. గాలి దుమారాలు.. విపరీత ఎండలు.. ఊహించని



భారీ వర్షాలు.. అయినా కూడా తనతో నడిచే కార్యకర్తలతో సమానంగా టెంట్ లో ఉంటూ.. వారితో కలిసి తింటూ.. కలియ తిరుగుతున్న భట్టి విక్రమార్క.. సరికొత్త ట్రెండ్ సెట్టర్ గా మారారు. కాంగ్రెస్ నౌకను గెలుపు తీరాలకు చేర్చే.. తెరచాపలా.. భట్టి విక్రమార్క ముందుకు సాగుతున్నారు. ఆదిలాబాద్ ఆసిఫాబాద్ మంచిర్యాల పెద్దపల్లి కరీంనగర్ హన్మకొండ జనగామ యాదాద్రి భువనగిరి రంగారెడ్డి వికారాబాద్ మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ నల్లగొండ సూర్యాపేట ఖమ్మం జిల్లాలో పాదయాత్ర కొనసాగిన తరువాత ఈనెల 25 నాటికి 101 రోజులు పాదయాత్ర పూర్తి అవుతుంది. పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హాజరవుతారు. ముగింపు సభకు దాదాపుగా రెండు లక్షల పైగా జనాలు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగానే నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

